AN HRA JYOTI. Vijayawada. Regd. No. H. 643

Telephone : 4343

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 8 :: సంచిక 333 | విజయవాడ, జూన్ 4, 1968 మంగళవారం | 6 పేజీలు 12 పైసలు

12/1/07

స్థానికుల సహకార, సహచర్యంతోను, విద్యావేత్తల అమూల్యమైన సలహాలతోను జూన్ 1 1968 నుండి ప్రారంభించినామని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.

విశ్వభారతి విద్యానికేతన్

పిల్లల విద్యాసంస్థ

ముదినేపల్లి (P.O.) కృష్ణాజిల్లా.

* నర్సరీ నుండి మెట్రిక్ వరకు బోధింపబడును.
* హాస్టలు సౌకర్యములు కలవు.

జూన్ 1 నుండి 30 వరకు అడ్మిషన్లు తీసుకొనబడును.

వివరములకు: పి. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్.

పునఃప్రారంభం 1968 జూన్ 6.

ప్రగతి నికేతన్

వసతి విద్యాలయము

సూర్యారావుపేట

విజయవాడ.

ప్రిన్సిపాల్: యలమంచిలి చంద్రశేఖర్, M.A., B.Ed., L.S.G.D.

దేశ రాజకీయ పరిస్థితిపట్ల కాంగ్రెసు నాయకత్వం ఉదాసీనత

ఎ.ఐ.సి.సి. రిక్విజిషన్ సమావేశంలో తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్.ఎన్. మిశ్రా తీవ్ర విమర్శ

ఇటీవల ఎన్నికలలో విజయాల పట్ల సంతృప్తి సరిపోదని సభ్యుల సూచన

నిరుద్యోగం, మతకల్లోలాల పట్లకూడా మెలకువతో మెలగాలని హెచ్చరిక

లేనిచో ప్రాన్సు పరిస్థితి ఉత్పన్నం కావచ్చునని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 3—

పార్టీ నాయకత్వంపై తీవ్రమైన విమర్శతో అఖిలభారత కాంగ్రెసు కమిటీ రిక్విజిషన్డ్ సమావేశం ప్రధాన కార్యక్రమం నేటి ఉదయం ప్రారంభమైనది.

చర్చకు ప్రాతిపదికయైన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నానాటికి "క్షీణిస్తున్న" రాజకీయ పరిస్థితిపట్ల నాయకత్వం "ఉదాసీనతతోను, అనిశ్చితత్వంతోను" వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.

కాంగ్రెసు పునరుజ్జీవనం జరిగి, నాయకత్వం సంస్థ మహోన్నతాదర్శాల పట్ల భక్తి, విశ్వాసాలతో కృషిచేయుట వలన. కాంగ్రెసు తిరిగి అధికారాన్ని సంపాదించ జాలదని అయన అన్నారు.

రిక్విజిషన్ సమావేశాన్ని కోరినవారిలో ఒకరైన శ్రీ మోహన్ ధారియా ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, శ్రీ మిశ్రాతోపాటు తీవ్రవిమర్శ చేశారు.

"కాంగ్రెసేతర పార్టీల ఓటమి" వి పార్టీ విజయంగా పరిగణించరాదని అయన చెప్పారు.

వార్డు ఇటీవల ఎన్నికలలో విజయాలు సాధించినప్పటికి దేశంలో సాధారణ పరిస్థితి క్షీణిస్తున్నదని నాలుగు గంటలపాటు జరిగిన ఈ చర్చలో వాళ్లన్న వారు అధిక సంఖ్యాకులు ఏకాభిప్రాయం వెల్లడించారు.

ఈ క్షీణతకు సరిదిద్దుటకు చర్యలు గైకొనుట ఎజెండాలో ప్రసక్తం వ్రాసుకు ఎదుర్కొంటున్న "సమస్య పరిస్థితి" వంట పరిస్థితి మన దేశంలో కూడా ఉత్పన్నం కావచ్చునని కొందరు హెచ్చరికలు కూడా చేశారు.

పరిస్థితి క్షీణత"ను గురించి వారు చేసిన తమ వాదనను సమర్థించుకొంటూ సభ్యులు కూడ్చు ఇండియా కల్లోలాలు, ఇంజనీర్లలో విరుద్యోగాలు, కొన్ని నెలలుగా జరుగుతున్న మత, సంబంధమైన సంఘర్షణలు, ధనిక, పేద వర్గాల మధ్య "పెరుగుతున్న అంతరాన్ని" ఉదాహరించారు.

విన్నటిలాగా నేడు అదిబోరియం క్రిక్కిరిసిపోలేదు. నేటి ఉదయం కొన్ని సీట్లు ఖాళీగా వున్నవి.

అయితే, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ నాదిక్ ఆ సీట్ల సర్దుబాట్లు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపినవి వామినేషన్ల జాబితాను ప్రకటించినందువలన పట్టులో అనక్తి. తరువాత పెల్లుబికినవు

ఉదయం సమావేశం వాయిదాపడిన వెంటనే నాయకత్వం ఎన్నుగడలను రూపొందించడానికి వర్కింగ్ కమిటి సమావేశమైనది.

శ్రీ ఎస్.ఎన్. మిశ్రా ప్రసంగం

దేశరాజకీయ పరిస్థితిపై 100 మంది రిక్విజిషనిస్టుల తరపున తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్.ఎన్. మిశ్రా కాంగ్రెసులోని తనను తాను ముందు సమస్యజ్ఞీవం చేసుకోవాలని చెప్పారు.

అటు పిమ్మటనే పెట్రోలరిజం, పోషణం, జాతీయ ప్రణాళిక విధానంవంటి ప్రాథమిక సమస్యలను చక్కదిద్దాలని, అప్పుడే దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను సమర్థించగలమని అయిన చెప్పారు.

హర్యానాలోను, కొన్ని రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలలోను ఇటీవల కాంగ్రెసు విజయం సాధించడం అంతా కాంగ్రెసుకు అనుకూలంగా వున్నట్టు, ప్రజలు తిరిగి సక్రమ పథానంలో అడుగిడుతున్నట్టు నాయకత్వం భావించరాదని శ్రీ మిశ్రా హెచ్చరించారు.

నేడు రెండవ రోజున ఎ. ఐ. సి. సి. సమావేశం ప్రారంభమైన వెంటనే శ్రీమిశ్రా

(మిగతా 4 వ పేజీలో)

కౌలాలంపూర్‌లో ప్రధాని ఇందిరాగాంధి జాతీయ వీరుల స్మారక చిహ్నాన్ని తిలకించినప్పటి చిత్రం

జాతీయ సమైక్య శక్తులను పటిష్ఠం చేయడానికి చర్యలు

వర్కింగ్ కమిటీ గైకొనాలని ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం తీర్మానం

మిశ్రా తీర్మానానికి ప్రత్యామ్నాయంగా ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 3—

జాతీయ సమైక్య శక్తులను ప్రజాస్వామ్య సెక్యులరిజం శక్తులను బలపరచడానికి తగు చర్యలను రూపొందించవలసిందిగా వర్కింగ్ కమిటికి విజ్ఞప్తిచేసే తీర్మానాన్ని శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటి సాయంత్రం ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రతిపాదించారు.

రిక్విజిషన్ సమావేశం కోరినవారి తరపున శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నేటిఉదయం ప్రతిపాదించిన తీర్మానానికి ప్రత్యామ్నాయంగా శ్రీ సి. సుబ్రహ్మణ్యం దాన్ని ప్రతిపాదించారు.

వర్కింగ్ కమిటి ముసాయిదా సమగ్రమైనదని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొంటూ దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా శ్రీ మిశ్రాను, ఎ.ఐ.సి.సి. సభ్యులను విజ్ఞప్తిచేశారు.

ఈ విషయంలో గైకొన్న చర్యల పురోగతిని గురించి వర్కింగ్ కమిటీ ఎ. ఐ. సి. సి. కి నివేదిక సమర్పించగలదని అయన చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రతిపాదించిన తీర్మానం పూర్తిపాఠం:

"మతశక్తులు, సంఘ విద్రోహ శక్తులు, జాతీయ సమైక్యానికి ముప్పుగా పరిణమించే కొన్ని రాజకీయ ధోరణులు తలెత్తడం వల్ల ఆలిండియా కాంగ్రెసు కమిటీ ఆందోళన చెందుతున్నది.

"అసాంఘికమైన కొన్ని బలాలను అరికట్టడానికి తగు చర్యలను గైకొని, ఆర్థిక వ్యవస్థను, జాతీయ సమైక్య శక్తులను, ప్రజాస్వామ్య శక్తులను, సోషలిస్టు శక్తులను బలపరచడానికి తగు చర్యలను గైకొనాలని వర్కింగ్ కమిటీ ఎ.ఐ.సి.సి.కి విజ్ఞప్తిచేస్తున్నది.

ప్రధాని ఇందిరతో కేరళ ఎ.సి.సి. నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 3—కేరళ ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని కేంద్రానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు జరుపుతున్న ఆందోళనను ధైర్యంగా ఎదుర్కొనాలన్న సి.పి.సి. నిర్ణయాన్ని గురించి తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం నడిపే రైల్వేలు, విమాన సర్వీసులకు అంతరాయం కలగకుండా చూడవలసిందిగా వారు ప్రధానిని కోరినట్లు తెలుస్తున్నది

గత సంవత్సరం యునైటెడ్ ఫ్రంట్ పార్టీలు కేరళ బంద్‌ను నిర్వహించినప్పుడు రైళ్ళు రాకపోకలకు అంతరాయం కలిగింది. విమానాశ్రయాలను మూసివేశారు.

రైళ్ళు రాకపోకలకు అంతరాయం కలుగకుండా చేయడానికి, విమానాలకు దిగే సౌకర్యాలు కల్పించడానికి అవసరమైతే ఆ సైన్యాన్ని పిలిపించాలని అయన కోరారు.

లోకంతీరు

"మీరు రచయితల మహాసభకి వెళ్లి వచ్చారుట, ఏమిటి విశేషాలు?"

"ఏమోనండీ, నాకేం తెలియదు. నన్ను భోజనాల కమిటి మెంబరుగా వేశారు!"

దేశంలో ఆర్థిక, రాజకీయ పరిస్థితి

ప్రత్యామ్నాయ తీర్మానం ప్రతిపాదనకు వర్కింగ్ కమిటి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 3— దేశంలో రాజకీయ ఆర్థిక పరిస్థితి పై ప్రత్యామ్నాయ తీర్మానం ప్రతిపాదించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటి నేటి సాయంత్రం నిర్ణయించింది.

దేశంలో తలెత్తుతున్న క్షీణిస్తున్న రాజ

(మిగతా 4వ కాలంలో)

దాదాపు 14 వేల ఓట్ల మెజారిటీతో శ్రీ కాకాని విజయం

గన్నవరం ఉపఎన్నికలో మార్క్సిస్టు ఓటమి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) జూన్ 3—

కృష్ణా జిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం దాదాపు 14 వేల ఓట్ల మెజారిటితో గెలుపొందారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. సీతారామయ్య మృతి కారణంగా ఈ ఉప ఎన్నిక జరిగింది.

కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరు పొందిన గన్నవరం నియోజకవర్గంలో 1967 లో జరిగిన జనరల్ ఎన్నికలలో శ్రీ సీతారామయ్య సుమారు నాలుగు వేల ఓట్ల మెజారిటితో నెగ్గారు.

ఈ ఉప ఎన్నికకు నిన్న పోలింగ్ జరిగింది. అభ్యర్థులు నడుగురు వున్నప్పటికి ప్రధానంగా పోటీ శ్రీ కాకాని మార్క్సిస్టు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ మధ్య జరిగింది.

మొత్తం ఓటు 66,436, పోలైన ఓట్లు 53366, చెల్లిన ఓట్లు 1216. శ్రీ కాకాని వెంకటరత్నం (కాంగ్రెసు) 32000, శ్రీ కడియాల మధుసూధనరావు (ఇం) 643 శ్రీ మూల్పూరి వెంకట శివరామయ్య (ఇం) 932, శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ (మార్క్సిస్టు) 18,545.

13455 ఓట్ల తేడాతో శ్రీ కాకాని వెంకటరత్నం గెలుపొందినట్టు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఆర్. కోదండరామిరెడ్డి ప్రకటించారు

(8 వ కాలం తరువాయి)

కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ ఎన్నికలు

అయిదు స్థానాలకు ఎనమండుగురి పోటి

న్యూఢిల్లీ, జూన్ 3—

కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీలోని అయిదు స్థానాలకు ఎనమండుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

నామినేషన్ల పరిశీలన తర్వాత రంగంలో మిగిలిన అభ్యర్థులు వీరు: శ్రీ బ్రహ్మానంద రెడ్డి, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ సి. బి. గుప్తా, శ్రీ అతుల్య ఘోష్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీ శ్యామ్‌సుందర్ లాల్ ఖట్టా.

మొత్తం 67 నామినేషన్ పత్రాలు దాఖలైనవి.

నామినేషన్ల పరిశీలన తర్వాత యిద్దరి మంది అభ్యర్థుల పేర్లను కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నాదిక్ అలి ప్రకటించారు.

నామినేషన్లను ఉపసంహరించుకునే గడువు నేటి సాయంత్రం 6 గంటలతో పూర్తి అవుతుంది. అవసరమైతే రేపు పోలింగ్ జరుగుతుంది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా కాంగ్రెసు సెంట్రల్ ఎలెక్షన్ కమిటీకి పోటి చేయాలని నిర్ణయించుకున్న కారణంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నిక భాయం కాగలదని భావిస్తున్నారు.

శ్రీ అతుల్యఘోష్, శ్రీ పి. బి. గుప్తాల ఎన్నిక కూడా నిస్సందేహమని భావిస్తున్నారు. మిగిలిన రెండు స్థానాలను శ్రీ డి. పి. మిశ్రా, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్‌లు గెలుచుకొనే అవకాశాలు కానవస్తున్నాయి.

కాంగ్రెసు పార్టి పునరుజ్జీవనానికి పథకం

డాక్టర్ కొఠారి సూచన

న్యూఢిల్లీ, జూన్ 3 — కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి డాక్టర్ కాంతి కొఠారి నేడు ఎనిమిది సూత్రాల కార్యక్రమాన్ని సూచించారు.

కాంగ్రెసు పార్టీ ప్రతిష్ఠను కాపాడడానికి తన లక్ష్యం సాధనకు పార్టీని పూర్తిగా పునర్నిర్మించాలని అయన ఎ. ఐ. సి. సి. సభ్యులను కోరారు.

కాంగ్రెసు పార్టీ బోషరిస్టు ప్రజాస్వామ్యంలో అదర్శంగా వ్యవహరించిన పక్షంలో ఇతర రాజకీయ ఎజెండా బలమైన పని చెప్పే హక్కు ఉండబోదని అయన చెప్పారు.

గిల్ ప్రభుత్వానికి కాంగ్రెసు మద్దతు

ఉపసంహరించుకొనాలని అధిష్ఠానవర్గానికి పి. సి. సి. నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 3—గిల్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొనడానికి అధిష్ఠానవర్గం "రాజకీయ" నిర్ణయం గైకొనాలని పంజాబ్ కాంగ్రెసు నాయకులు నేడు విజ్ఞప్తి చేశారు.

స్పీకరు సభను వాయిదా వేసిన తర్వాత, అసెంబ్లీ బడ్జెటుకు వాయిదా వేయడం రాజ్యాంగ సమ్మతమా కాదా అన్న విషయంపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు పార్టీ నిరీక్షించవలసిన అవసరం లేదని వారు అభిప్రాయపడినారు.

అధిష్ఠానవర్గంలో పంజాబ్ కాంగ్రెసు నాయకులు ఇష్టాగోష్ఠి జరిపిన పిమ్మట, ఎ. ఐ. సి. సి సమావేశానంతరం తిరిగి సంప్రతింపులు జరుపుతారు.

కాంగ్రెసు పార్టి రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎర్పాటు చేయగల స్థితిలో కలదని కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టి నాయకులు శ్రీ గ్యాన్ సింగ్ రారేవాలా, శ్రీ దర్బారా సింగ్, శ్రీ మోహన్ లాల్‌లు అధిష్ఠాన వర్గంతో చెప్పగలరని అనుకుంటున్నారు.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరిచే కొనసవర్యులు పేర్ల జాబితా తమ వద్ద కలదని వారు చెబుతున్నారు.

పాల ఉత్పత్తి పెంపుకు రైతులకు ప్రోత్సాహం

ప్రభుత్వం చర్యలు తీసుకొనాలని గవర్నర్ శ్రీ కందూభాయ్ దేశాయ్ సూచన

హైదరాబాద్, జూన్ 3—

రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచడానికి రైతులకు తగు ప్రోత్సాహ దివ్వాలని గవర్నర్ శ్రీ కందూభాయ్ దేశాయి నేడు చెప్పారు.

పాడి పరిశ్రమకు గట్టి పునాది కల్పించడానికి విలువైన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటుచేయాలని కూడా అయన సూచించారు.

భారత పెట్రోల్ మహాసభ 18 వ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ పాల సమస్యను తీర్చడానికి పశువుల అభివృద్ధివంటి పథకాలను ఎర్పాటుచేయాలని గవర్నరు అన్నారు.

సోషలిస్టు సమాజవ్యవస్థ లక్ష్యాలకు అనుగుణంగా పాలు, నెయ్యి, కోడిగ్రుడ్లు ఉత్పత్తిపెంచాలని శ్రీ కందూభాయి దేశాయి అన్నారు.

పేదగొర్రెల పెంపకందార్ల విషయం కూడా మరచిపోకూడదని, పశువైద్యుల దృష్టి వారిపై కూడా వుండాలని గవర్నరు గుర్తుచేశారు.

వరిలోధనా పరిశాలు రైతుకు అందించవలసిన అవసరం వుందని, ఉభయులను మధ్య వున్న గండిని పూడ్చవలసిన అవసరం గూర్చి కూడా అయిన నొక్కి చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఓ. పుల్లారెడ్డి ప్రసంగిస్తూ, అఖిలభారత పశ్వీనులో వీలైనన్ని రంగాలలో విప్లవాత్మక ధోరణుల పెరుగుదలను అరికట్టవలసిన అవసరాన్ని గురించి వక్కాణించారు.

గవర్నరు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. టి. రాజు ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేసి, ఈ సందర్భంగా వేసిన పావనీర్‌ను ఆవిష్కరించారు. నాల్గవ ప్రణాళికలో చేర్చవలసిన పశుసంపద్వర్ధక పథకాల విషయంలో ప్రభుత్వానికిమార్గాలను సూచించవలసిందిగా పశువైద్యులను అయనకోరారు. గతమూడు ప్రణాళికల కాలంలోనూ పశు సంపద అభివృద్ధికికేటాయించిన ధనంతగినంతగా లేదని అయన తెలియజేశారు.



1968 జూన్ 4 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ అష్టమి
అష్టమి: రా॥ 9.51 పున్న: రా॥ 9.54
వర్జ్యం ఉ॥ 5.43 నుంచి 7.24 వరకు
,, తె॥ 4.56 ,,

1968 జూన్ 5 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ నవమి
నవమి: రా॥ 8.30 ఉత్తర: రా॥ 9.15
శే వ. ఉ॥ 6.28 వరకు
,, తె॥ 5.13 నుంచి

ఆంధ్రజ్యోతి
"తమసోమాజ్యోతిర్గమయ"

కాంగ్రెసు విజయాలు

దేశంలో ఇటీవలి పరిణామాలు తిరిగి కాంగ్రెసువట్ల ప్రజలు అభిమానం ప్రదర్శిస్తున్నారనడానికి నిదర్శనంగా అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మొన్న ఎ. ఐ. సి. సి సమావేశంలో పేర్కొన్నారు.

నిజమే సూటిగా ఆయన చెప్పిన దానిలో అతిశయోక్తి లేదనే చెప్పాలి. కడచిన జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పెక్కు రాష్ట్రాలలో ఆధిక్యాన్ని కోల్పోయింది. అది గెలుపొందిన రాష్ట్రాలలోకూడా పూర్వంకంటె తక్కువమెజారిటీ బలాన్ని మాత్రమే సంపాదించింది. కేంద్రంలో పరిస్థితి ఇంతే జరిగింది.

ఒక ఏడాది గడిచేసరికి ఈ పరిస్థితిలో మార్పు వచ్చిన సూచనలు స్పుటంగా కనిపిస్తున్నాయి. హరియానాలో కాంగ్రెసు తిరిగి తన పూర్వపు సానాన్ని సంపాదించుకొనడం ఇందుకు ముఖ్యమైన ఉదాహరణ.

కాంగ్రెసుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతున్నదనడానికి మరికొన్ని ఉదాహరణలు కూడా లభించాయి. కేరళలో మునిసిపల్ ఎన్నికలలో అది ఘనవిజయాలను సాధించింది. అదేవిధంగా రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, బెంగాల్ మొదలైన చోట్ల జరిగిన ఉప ఎన్నికలలో, లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలలో దాని అభ్యర్థులు గెలుపొందారు.

అయితే, కాంగ్రెసు అధ్యక్షుడే స్వయంగా చెప్పినట్టు ఈ విజయాలన్నీ కాంగ్రెసు ఘనత వల్లనే లభించినట్టు భావించడం కూడా పొరపాటే. ఆ విధంగా భావిస్తే కడచిన ఎన్నికల నుంచి గుణపాఠం ఏమీ నేర్చుకోలేదన్నమాటే.

ఆ ఎన్నికల తర్వాత కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడాయి. కాంగ్రెసు పాలనతో అసంతృప్తులైన ప్రజలు వాటిని సాదరంగా ఆహ్వానించారు. కాని, అవి అతి త్వరలో ప్రజాభిమానాన్ని కోల్పోవడం జరిగింది.

కేవలం కాంగ్రెసు వ్యతిరేకత తప్ప ఇంకే ప్రాతిపదిక లేకుండా కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడమే ఇందుకు ముఖ్య కారణం. ఆ ప్రభుత్వాలలో జనసంఘంవంటి మితవాద పక్షాలు, కమ్యూనిస్టు పార్టీ వంటి అతివాద పక్షాలు వున్నాయి. వాటి మధ్య తాత్కాలికంగా పొత్తు ఏర్పడినా, అవి కలసిమెలసి వ్యవహరించడం, ప్రజాశ్రేయస్సుకై పని చేయడం అసంభవమని తేలిపోయింది.

అందుచేత కాంగ్రెసేతర పక్షాల అవకాశవాద రాజకీయాల పట్ల ప్రజలకు వైముఖ్యం కలగడంలో ఆశ్చర్యం లేదు. ఈ వైముఖ్యం వల్లనే ప్రజలకు మరొక మార్గంలేక, కాంగ్రెసుకు దీటుగా, సమ ఉజ్జీగా నిలవ గలిగిన మరొక పెద్ద ప్రతిపక్షంలేక తిరిగి దానివైపే మొగ్గడం జరుగుతున్నది. అంతే తప్ప కాంగ్రెసు కడచిన ఈ సంవత్సర కాలంలో ఇదివరకు చేయని ఘన కార్యాలేవో ధించినదని, అందువల్లనే ప్రజలు దాన్ని అభిమానిస్తున్నారని అనుకోనడానికి వీలులేదు.

ఈ విషయాన్ని గుర్తించి ఆత్మ సంశోధన చేసుకొన్నప్పుడే కాంగ్రెసు తిరిగి తన బలాన్ని, ఇతర పక్షాల వైఫల్యం ద్వారా కాక, తనకు తానుగా సముపార్జించుకు గలుగుతుంది. ఒకప్పుడు దానికి నిర్దిష్టమైన ఆర్థిక, రాజకీయ సిద్ధాంతం లుండేవి. ఒక కార్యాచరణ పథకం వుండేది అప్పటికి అవి క్రొత్తవి కనుక ప్రజలు కాంగ్రెసును పట్టించేవారు. కాని కాంగ్రెసు తన సిద్ధాంతాలకు, తన కార్యాచరణ పథకానికి దూరంగా జరిగిన కొద్దీ ప్రజలకు దానిపట్ల విశ్వాసం సన్నగిలింది. ఇప్పుడు ఉదాత్త ఆదర్శాలంతో కేవలం తీర్మానాలు చేసినంత మాత్రాన. ఏవేవో ఆశలు పెట్టినంత మాత్రాన ప్రయోజనంలేదు. కాంగ్రెసు తన సిద్ధాంతాలను తాను ఆచరణలో పెట్టగల శక్తిని, ధైర్యాన్ని సమకూర్చుకోవాలి. అప్పుడే దాని పట్ల ఈనాడు తిరిగి కానవస్తున్న ప్రజాభిమానం సుస్థిరం కాగలదు.

హెలెన్ కెల్లర్

ఏ వొక్క అవయవం కొరవడినా, ఏ వొక్క జ్ఞానేంద్రియం లోపించినా మానవుడు పరిపూర్ణ జీవితం అనుభవించలేడు. కాగా, హెలెన్ కెల్లర్‌కు ఒక్క తీరునకాదు, మూడు విధాలుగా అంగవైకల్యం సంభవించింది.

జీవితం సగం చెల్లిపోయిన తరువాతకాదు, శైశవంలోనే—19 నెలల లేత వయస్సులోనే—ఆమెకు ఏదో తీవ్రరుగ్మతవల్ల చూపుపోయింది; మాట పడిపోయింది. వినికిడి కూడా పోయింది.

ఈ మూడింటిలో ఏ వొక్కటి సంభవించినా జీవితం దుఃఖభాజనమే అవుతుంది, కాగా ఈ మూడు లోపాలను అధిగమించి, ఆమె పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించింది. లోకోత్తరమైన కీర్తి గడించింది. మొన్న తన 87 వ ఏట ఆమె నిర్యాణం చెందింది.

అయిదవ ఏడు వచ్చేవరకు ఆమె జీవితం ముప్పాతిక మూడు పాళ్ల అంధకారబంధురం. అప్పుడు యాన్ సలివాన్ అనే ఉపాధ్యాయిని సాహచర్యం ఆమెకు లభించింది. క్రమంగా మాట నేర్చుకున్నది. కాని, బధిరత్వం, అంధత్వం మిగిలిపోయాయి.

యాన్ సలివాన్ తోడ్పాటుతో హెలెన్ కెల్లర్ స్పర్శద్వారా మాటలు "వినడం" నేర్చుకున్నది. బ్రెయిల్ లిపి ద్వారా మాటలను "చదవడం" నేర్చుకున్నది. ఆ విధంగా ఆమె బధిరత్వం, అంధత్వాలను కూడా జయించింది.

ఇందులో కూడా విశేషంలేదు. ఆమె తన వ్యక్తిగత విజయం ఫలితాలను ప్రపంచానికి, లక్షలాది బధిరాంధ వికలాంగులకు అందివ్వడానికి తన యావజ్జీవితాన్ని ధారవోసింది. పెక్కుసార్లు యూరప్, ఆసియా దేశాలలో పర్యటించి, ఉపన్యాసాల ద్వారా, వికలాంగుల సముద్ధరణ కృషి ద్వారా మానవసేవ చేసింది. స్వీయ జీవితానుభవాలను ఎన్నో గ్రంథాల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పింది.

లోకంలో కొందరు అదృష్టవంతులుగా పుట్టవచ్చు. మరి కొందరు దురదృష్టవంతులుగా జన్మించవచ్చు. కాని, దురదృష్టవంతులు జీవితాంతం దుఃఖిస్తూ కూర్చోనక్కరలేదు. మానవుడు ఆత్మశక్తి చేత జయించలేని, అధిగమించలేని దురదృష్టం లేదు. కావలసినదల దృఢ దీక్ష; భవిష్యత్తుపై అచంచల విశ్వాసం; జీవితంపై ఆశ.

వైద్యశాస్త్రం ఈనాడు ఎంతగానో పురోగమించింది. వైద్యులు ఒక గుండెకు బదులు మరొక గుండెను అమరుస్తున్నారు. కొత్త ఊపిరితిత్తులను, కొత్త మూత్ర పిండాలను, కొత్త లివర్‌ను పాతవాటి స్థానంలో అమర్చుతున్నారు. ఇవన్నీ అద్భుతా వహమైనవే. కాని, ఎంతఘనవైద్యులైనా మానవునికి దీక్ష, ధైర్యం, విజిగీష వంటి ఉత్తమ గుణాలను రక్తంలోకి ఎక్కించలేరు. వాటిని ఎవరికి వారు సమకూర్చుకొవలసిందే. హెలెన్ కెల్లర్ వంటి అద్భుత వ్యక్తుల జీవితోదాహరణలు ఇందుకు ఎంతైనా సహాయపడతాయి. ఆమె ధీరోదాత్త చరిత్ర దుఃఖిత మానవజాతికి ఆశాజ్యోతి. ఆమె జీవిత కథ చిరస్మరణీయం.

ఎవరిబాధ వారిది

కుటుంబ నియంత్రణ పథకాలను గట్టిగా అమలు జరపడం ప్రారంభించింది ఈ మధ్యనే. అవి ఏవో పరవాలే దన్నట్టుగా ఫలితాలను సాధిస్తున్నాయని వింటున్నాము కాని, మన జనాభా బాగా తగ్గిపోయి. అఖరికి ప్రజాప్రతినిధులైన శాసన సభ్యుల సంఖ్యను కూడా తగ్గించి వేసేటంతగా విజయం పొందుతున్నట్టు వినడం ఆశ్చర్యమే.

మొన్న హైదరాబాద్‌లో రచయితల సభలో మాటాడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు చెప్పిన దాన్ని బట్టి, మన శాసన సభ్యుల సంఖ్య 300 నుంచి 287కు తగ్గిపోవడానికి కారణం కుటుంబనియంత్రణేనట.

అలాగే, మద్రాసు రాష్ట్రం నుంచి ఎన్నిక కావలసిన పార్లమెంటు సభ్యులు ఇద్దరు తగ్గిపోవడానికి కారణం కూడా కుటుంబనియంత్రణేనని మరొకరెవరో చెబుతున్నారు.

ఈవిధంగా పోను పోను తమ సంఖ్య తగ్గిపోతుందేమోననే భయం శాసనసభ్యులకు పార్లమెంటు సభ్యులకు వుండవచ్చుగాని, ప్రజలు మాత్రం సంతోషించవలసిందే. తమ కృషి ఇంతగా ఫలిస్తున్నందుకు కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ కూడా గర్వపడవలసిందే.

రాజధానిలో....

శ్రీ జి.ఏ. నరసింహారావు — ఇంజనీర్‌గా ఆయన ప్రతిభా విశేషాలు

ముమ్మరంగా కుండపోతపోస్తున్న వర్షాకాలం. 1952 వ సంవత్సరం సెప్టెంబరులో గోదావరికి వరద తగిలింది, భయంకరంగా వుప్పొంగిపోతోంది. ఆ రోజు తెల్లవారు ఝామున రెండింటికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ గైనెటి అప్పల నరసింహారావు అంటే శ్రీ జి. ఎ. నరసింహారావు గారింట్లో టెలిఫోన్ మోగింది. ఏవో కొండలు మునిగిపోయే వార్త వస్తేనేగాని, అలాంటి సమయంలో టెలిఫోన్ మోగదని ఆయనకు తెలుసు.

ఆ టెలిఫోన్ విజయవాడ నుంచి: కృష్ణ వరదకు ఆనకట్ట గండిపడిందట. చూడడానికి వచ్చిన మానవరిందెడెంటు ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తదితరు లున్నారు. యావన్మంది వరద ఉధృతికి తట్టుకోలేక పడిలో మునిగిపోయారు. ప్రమాదం ఎలా సంభవించిందో చెప్పడానికి కూడా మనుషులు లేరు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనరసింహారావు బాగా అనుభవజ్ఞుడు గోదావరీప్రాంతపు పరంగులు ఎంత పెద్దకుపు అప్పటికప్పుడు బెజవాడ బయలుదేరాడు.

ఇంజనీరు శ్రీ ఎం కృష్ణమూర్తి, తక్కిన ఉద్యోగులు వరికి బలైపోయారన్న వార్త ఆంధ్ర దేశాన్ని యావత్తు ఆందోళనపరిచింది. ఇంకా ఎన్ని ప్రాణాలు బలిగొంటుందో కృష్ణవేణమ్మ!

పది లక్షల ఎకరాల అనకట్టను గండిపడడంతో వంద కాలవలకు నీళ్ళే ఎక్కడం లేదు. గండిని మూసేవరకూ ఎంత ప్రజలకు దక్కదు.

గండి మూయడం అంటే, తాళ ప్రమాణంలో దూకివచ్చుతున్న జలవాహాన్ని అడ్డుకు అడ్డడం ఎలా?

శ్రీ నరసింహారావు, తన వెంట తీసుకువచ్చిన గోదావరి పరంగును లాంచిలో ఎక్కించుకుని అప్పటికప్పుడు కృష్ణలో గండిపడ్డ ప్రదేశానికి వెళ్ళాడు.

ఎడతెరపిలేని గండిని అడ్డగించవచ్చునాబూ అని మాటాడాడు పరంగు. కాని, ఇంత పెద్ద గండిని,

కనివిని ఎరుగని ఇంతటివేగాన్ని ఎదిరించడానికి ఏ పనులు అగగలవు? శ్రీ నరసింహారావుకు అప్పటికప్పుడు ఆలోచన స్ఫురించింది. పెద్దపెద్ద ఇనుప నూనెలను ముంచితే! నిజమే ప్రవాహం ఆగుతుంది. 70 టన్నుల బరువుగల నట్టెల ఉక్కునూనెలను ఆ గండి వద్దకుమోచే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాడు. రెండువారాలలో పని పూర్తి చేశాడు. సరిగా నిద్రాహారాలులేవు. పని పూర్తి అయేవరకు కాలు కదపకుండా పని మధ్యలోనే మకాం. గుప్పెడు పెరుగన్నం, పిణంపేపు కుడికిపాటు. గండిపూడ్చి వంటకాలవలకి నీళ్ళొచ్చేంచిన తరువాతగాని శ్రీ నరసింహారావు ఇంట్లో చేరలేదు.

ఇలా ఇలా ఎన్నో అనుభవాలు, వెనక్కు తిరిగి తరచుచూసుకుంటూ వుంటే శ్రీ నరసింహారావుకు వింత వింత అనుభూతులు మనస్సులో పెనవేసుకుంటాయి.

శ్రీ నరసింహారావుకు పీర్ సంవత్సరాలు పూర్తి అయినాయి. ఎంతైన అనుభవం.

ఆంధ్ర దేశపౌరాణ్యంలో సాగింది ఆయన చరిత్ర. ఆంధ్రుల తరతరాలనుంచి కంటున్న కలలతో మిళితమైగింది ఆయన కృషి. నాగార్జున సాగరం. శ్రీశైలం. ఇంకా ఇలా ఎన్నో, దేశాన్ని సస్యశ్యామలం చేసే పథకాల నిర్మాణాలు అయిన కృషికి గీటురాళ్లు.

రాష్ట్రాన్ని పరిపాలిస్తుంటే శ్రీ నరసింహారావుకు ఒక పద్ధతిగా బాధగానేవున్నదట. చక్కని ఉద్యోగం పెద్దది. కాని ఇన్నాళ్ళు ఈ పనిబద్ధం దూరం చేసుకుని వెళ్ళాలంటే మనస్సు బాధిస్తోంది అన్నారు నవ్వుతూ.

రేపు జూన్ ఆరవతేదీన కేంద్ర జల విద్యుత్ సంస్థ అధ్యక్షులుగా పదవీస్వీకారం చెయ్యబోతున్న శ్రీ జి. ఎ. నరసింహారావుకు ఆయన ఆఫీసులో మొన్న గురువారంనాడు కలుసుకున్నాను.

రాష్ట్రంలోని జలవిద్యుత్ ప్రాజెక్టు లన్నింటికీ ఆయన అధికారి.

కొత్తగా వచ్చిన పదవికి నేను అభినందిస్తుంటే ఆయన ఊహలు దూరంగా పరిధుల మీద్దు అవతలకు, ఎక్కడికో వెళ్లిపోయాయి. ఎన్ని చెప్పినా గాథలు ఎన్నో వాటిమధ్య చెరగని స్మృతులు వెనక్కి వెళ్లిపోయినాయి.

ఆయన ఉద్యోగంలో చేరిన రోజులలో పరిస్థితులు, అధికారంలో ఆయన ఒక స్థాయిని అందుకున్న నాటి పరిస్థితులు, అనుభవాలు, ఆయన ఎదుర్కొన్న సమస్యలు ఆసక్తిగా, అధికారిగా పల్లెదొడ్డుకుని భవిష్యత్తును పర్యించేందుకు ఆయన ఎడ్డ తనం. అవేదన, నాధిందాన్ని జత్రాహం అయినకు చెప్పుకోలేని పరిస్థితులు.

ఇప్పటి నాగార్జున సాగర ప్రాజెక్టు దాన్ని గురించి ఊహించిన రోజులకు ఇంత పెద్దదిగాలేదు. చిన్న సందిళ్ళంత ప్రాజెక్టు, సందిళ్ళంత దిగ్గర కృష్ణకు డాంకట్టడం; కుడివైపు కాలవ ఇంత పొడవు లేదు. ఎలమంచిలి పిడుగులంగానే అగిపోయింది. అప్పుడు ఎత్తిన ప్రకారం నాలుగైదు లక్షల ఎకరాలు మాత్రమే సాగవగలదు. ఈ కాస్త ఆయకట్టుకోసం ఇంతెడబ్బు ఖర్చుపెట్టడం తగిన పని కాదని లేదు.

అప్పటి మద్రాసు ప్రభుత్వం పాకేకోసం తమవంతు ఖర్చు భరించడానికి అంగీకరించలేదు.

అప్పటికి ఆంధ్రుడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రపాలన కిందే వున్నాడు. ప్రత్యేక రాష్ట్రంకోసం ఆందోళన ఇంకా సాగుతునే వుంది.

నందికొండ ప్రాజెక్టును గురించి అప్పటికి సరైన దర్యాప్తు జరగలేదు. నల్లమల కొండలగుండా, సుమారు అరవై కిమీ. కాలువ త్రవ్వడం సాధ్యపడదు కాబట్టి ఆ ప్రాజెక్టు ఖర్చు తమకు అవసరం లేదన్నది మద్రాసు ప్రభుత్వవాదన.

ఇలాంటి పరిస్థితి ఢిల్లీలో అప్పుడు పని చేస్తున్న డాక్టర్ కె. యల్. రావు నందికొండ ప్రాజెక్టు గురించి మ్యాపులు పరిశీలించి, నల్లమలకొండలగుండా కాలువ త్రవ్వనక్కర లేదు, డాం ప్రదేశాలకు పడి దిగువ వైపు కట్టు గ్రామం వద్ద సహజ కనుమ వుందని, ఆ కనుమ ముఖద్వారం దగ్గర కాలువ త్రవ్వితే చాలునని కనిపెట్టారు. ఈ విషయాన్ని మద్రాసు రాష్ట్రంలో పనిచేస్తున్న శ్రీ నరసింహారావుకు తెలియచెప్పగా ఆయనకు ఆశ్చర్యం జరిగింది. శ్రీ నరసింహారావు కొందరు ఇంజనీర్లు విద్యార్థుల సహాయంతో (రహస్యంగా) నక్షత్రాలు కనుమ పిమ్మట్ల కొలతలు పరిశీలించి, కుడి కాలువ ప్రమాణాలు అయినవైనకనుమే అని తేలినట్టు జరిగింది. ఆ తరువాత నందికొండ ప్రాజెక్టు మద్రాసు ప్రభుత్వం దృష్టికి తప్పలేదు కాదు.

ఈ విధంగా చిన్నదిగా ప్రారంభమైన నందికొండ ప్రాజెక్టుకు నాగార్జునసాగరంగా యావత్ దాల్చింది, దాని కుడికాలువ కొండగుండా ప్రమాణాలు లక్షలాది ఎకరాల క్షేత్రాలకు ఎండ భూములుగా మార్చుతోంది.

మద్రాసు సహకారాశ్రయాల నిర్మాణం

అలాగే అప్పుడు మరొక ముఖ్యమైనది — చాలా స్వల్ప వ్యవధిలో మద్రాసు సహకార సంఘ సమాన్యాశ్రయాలు ఏర్పడినవి. రెండవ ప్రపంచ సంగ్రామం ఉధృతంగా సాగుతున్న రోజులవి. మద్రాసు నగరం శివార్లలో ఏర్పడిన సమాన్యాశ్రయాలను జనాభా పెరుగుతూ వచ్చినదానికి ఉపయోగించుకొన్నది. ప్రతిపాదన అమలుకు కార్యక్రమం. అనుకున్నవెంటనే పని పూర్తికావాలి. కేంద్ర ఎస్టేటులు ఉత్పత్తులు ఆరంభించినవి. కొలువులు ఉత్పత్తులు ఆరంభించేటప్పుడు అప్పటి ఇంజనీర్ శ్రీ నరసింహారావు.

తన సలహా మేరకు శ్రీ నరసింహారావు ఛీఫ్ ఇంజనీరు అయినారు. అప్పటి సంబంధిత అధికారులు ఇంజనీరింగ్ శాఖల యువ నాయకత్వం లభించినందుకు సంతోషించారు. ఒకరోజు కృష్ణానదిపై ప్రాకారం బయట ఉత్సవం జరిగింది. అప్పుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ నరసింహారావు.

తన సలహా మేరకు శ్రీ నరసింహారావు ఛీఫ్ ఇంజనీరు అయినారు. అప్పటి సంబంధిత అధికారులు ఇంజనీరింగ్ శాఖల యువ నాయకత్వం లభించినందుకు సంతోషించారు. ఒకరోజు కృష్ణానదిపై ప్రాకారం బయట ఉత్సవం జరిగింది. అప్పుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ నరసింహారావు.

ఆయన పనితీరు చూసి ఆనందించిన శ్రీ ఎం. కృష్ణమూర్తి, శ్రీ కె. వి. శ్రీనివాసరావు "అంబోతు" పందుతున్న నా స్నేహితుడు టాబో" శ్రీ వి. శివరామశాస్త్రిగారి "చిత్రం" అనేవి ఈ మూడు చిత్రాలు. ఇవికాక మరికొన్ని చిత్రాలకు యోగ్యతా పత్రాలు యివ్వబడినవి.

— ఒక విలేకరి

ఆధునిక చిత్రకళలో వచ్చిన మార్పులు

ఆంధ్ర అకాడమీ అవార్డు అధ్యక్షుడు తమ అయిదవ వార్షికోత్సవాల సందర్భంగా విజయవాడలో నిర్వహించిన చిత్రకళా పోటీలకు సంబంధించిన చిత్రాలను విజయవాడలోనే కాక ఇతర మూడు స్థలాలలో కూడా ప్రదర్శించడానికి నిశ్చయించారు. మే 21 వ తేదీ మచిలీపట్టణంలో రెండురోజులచిత్రకళాప్రదర్శనను శ్రీ ఎన్. వి. శాస్త్రిగారు ప్రారంభించారు. వారి ప్రారంభపు వాక్యంలో ఆధునిక చిత్రకళను ప్రస్తుతిస్తూ మన జీవితంలో ప్రకృతి దృశ్యాలు, అందమైన కొలనులు అధికం కావడంవల్ల చిత్రకారుడు వాటిని ఎక్కువగా చిత్రించడానికి ప్రయత్నించవలసిన సలహా విచ్చారు. చిత్రకళలో ప్రత్యేక కృషిచేసిన శ్రీ వి. వి. బోస్ వి ఆధునిక చిత్రకళను ఏ విధంగా పరిశీలించవలసిందీ ప్రజలకు ఉదాహరణ పూర్వకంగా వివరించారు.

నేటి మన పట్టణజీవితంలో పాశ్చాత్యుల ప్రభావం వున్నంత ఎక్కువగా ఇది వరకు ఎన్నడులేదని, ఆ ప్రభావం మనం చేసే ప్రతి చిన్న పనియందలి వ్యక్తమౌతున్నదని శ్రీ బోస్ వివరించారు. అట్టి సమయంలో చిత్రకారుడు ఆ ప్రభావం వుండకతప్పదు నేటి అణుయుగ ధర్మం. దాని ఫలితంగా మానవుడు అనుభవిస్తున్న మానసిక, భౌతిక మార్పులు, విభిన్నవిధాల మానవ హృదయం ప్రకటిస్తున్న ఆందోళన, ఆరాటం, అసంతృప్తి, ఇవన్నీ సహజమైనవి కనుక ఖండాలలో ప్రస్తుతి మేధావులు శ్రీ బోస్ వివరించారు.

నేటి కాస్త్ర పరిశోధనలవల్ల మానవ జీవితం పూర్వం కంటె ఎన్నో రెట్లు త్వరగా పరిణామాలను చెందుతున్నది. ఈ తొందర పాటును, పరిణామాన్ని దృష్టిలోనికి తీసుకొనడానికి చిత్రకారుడు నూతన పద్ధతిగా అందుకొనడానికి ప్రయత్నిస్తున్నాడు. నేటి చిత్రకారుడు గొప్ప స్వేచ్ఛాస్వేషణ చేస్తున్నాడు ఇంతకు పూర్వమున్నదు అతను వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొనడానికి ప్రయత్నించలేదు. ఇవన్నీ ఆధునిక చిత్రకళలో యావత్పంచ పొందడం వల్ల సంప్రదాయానికి ఇది చాలా దూరం కావడం వల్ల సామాన్య ప్రేక్షకుల అందుబాటులో ఉండడం లేదని శ్రీ బోస్ వివరించారు.

ఇటీవల ప్రేక్షకుడు కేవలం సౌందర్యాన్వేషి కాడు. అతడు కళాకారుని అనుభవంలో కాదు కళాకారుని వ్యక్తిత్వంలో కూడా పాలుపంచి ప్రపంచాన్ని స్పష్టపరిచి కళాకారుడు కన్నులతో చూడాలని ప్రయత్నిస్తూ కళాతపస్వుగా మారవలసి వున్నది. దీనికి కళాకారునితో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొనడానికి ప్రేక్షకుడు ప్రయత్నించాలి ఇట్టి చిత్రకళా ప్రదర్శనలు అటువంటి అవకాశాలను ప్రేక్షకులకు కలుగజేస్తాయి కనుక ప్రజలు చిత్రకళా ప్రదర్శనలను తరచుగా చూడడం అలవాటు చేసుకోవలసిందిగా శ్రీ బోస్ వివరించారు. అప్పుడే చిత్రకారులలో ఎత్తి విమర్శలు తగ్గి మార్పులను ప్రేక్షకులు గుర్తుపట్టగలుగుతారు. ఆధునిక కళలో వారి అంతరార్థాలు తప్పకుండని శ్రీ బోస్ వివరించారు.

శ్రీ దేవదాస్‌రావు "పూలకుండి" లోని వర్ణవైవిధ్యం ప్రత్యేకత తెలియచేస్తున్నది. దీనికి రెండవ బహుమతి రూ200/- ఇవ్వబడింది.

మూడవ బహుమతి రు 300/- ముగ్గురు చిత్రకారులు పంచుకొన్నారు. శ్రీ ఎమ్. ఆజీజ్ "ప్రకృతి సౌన్దర్యము". శ్రీ కె. వి. శ్రీనివాసరావు "అంబోతు పందుతున్న నా స్నేహితుడు టాబో" శ్రీ వి. శివరామశాస్త్రిగారి "చిత్రం" అనేవి ఈ మూడు చిత్రాలు. ఇవికాక మరికొన్ని చిత్రాలకు యోగ్యతా పత్రాలు యివ్వబడినవి.

— ఒక విలేకరి

కాలిన గాయాలకు చికిత్స

మందులవల్ల కాని, మన్నువల్ల కాని, మరగే నీళ్ళు, లేదా నూనె మీద పడడంవల్లను, ఇంకా అనేక రకములుగా శరీరంలో ఏ భాగాలు కాలవచ్చు. ఇలా కాలడం ప్రమాదాలవల్లనే కాక అశ్రద్ధతత్వం వల్లకూడా జరుగుతుందని అనుకుందురు. కాలిన భాగాలకు ఎలాంటి చికిత్స జరపడం ప్రస్తుత పద్ధతులు ప్రధానతత్వం.

కొంతమందికి ఎవస్త్రాలు అంటుకొన్నప్పుడు వారు భయాందోళనలై పరితపిస్తూ కేకలువేస్తూ, రోడ్డుపై పరుగెడుతూ వుంటారు. కేకలువేయడంవల్ల బయటివారి సహాయం లభిస్తుంది కాని పరుగెత్తడం వల్ల మంటలు ఇంకా రగిలి శరీరమంతా కాలడం సంభవిస్తుంది. ఇట్టి సమయాలలో క్రిందపడి (నేలమీద) దొర్లడం చాలా మంచిది. ప్రక్కనున్నవారు అంటుకొనిన వాడిని ఇనుక చల్లడం లేదా కంబళి క్రప్పడం మంచిది. వస్త్రాలు అంటుకుంటే నలిపివేయాలి. లేదా పడదూరంగా పారివేయాలి. కాలినవాడు ఉన్నట్టయితే పరిగెడం అపాయకరం.

కాలిన భాగాలలో పిటి బొబ్బలవంటివి ఏర్పడి, రోగిని అమితమైన మంటతో బాధపెడుతుంది. కొందరు ఈ బొబ్బలను చిదిపి అందులో నీటినితీసి మిగిలినదేన్నీరిటు రాస్తారు. అలా చేయడం చాలా తప్పు. కాలిన భాగాలపై నువ్వులనూనెను, ఆముదాన్ని కలిపి రాసి, లేత అరటాకులు, ఆముదపు ఆకులు కప్పవచ్చును. "చేయలు కాలితే ఆకులు వద్దుకో" అను నానుడి ఇక్కడ సత్యమగును. ఇంకా పైపూతకు ఇంగ్లీషు వైద్యములో బోరిక్ పౌడరును వ్యాసలైనుతో కలిపి కాలిన భాగంపై పూయవచ్చు. బెటామెథాసోన్, హైడ్రోకార్టిసోన్, బ్యాక్టరి వంటి ఆయింట్మెంట్లు పైకి వాడవచ్చు. లోపలికి వంటి పెనిసిలిన్, అంటి ఇన్ఫ్లమేటరీ, కార్టిసోన్ వంటి మినిసన్ ఇంజక్షనులు, టాబ్లెట్లు వాడుతారు.

ఇట్టివారికి హోమియోపతి చికిత్స వరదానంవంటిది. కేంథారిసిస్, వ్యాసులైనులో కలిపి పైకిరాస్తూ దీనిని 30 పవర్‌లో లోపలికి పుచ్చుకోవాలి. మంటలధాటిగా అమితంగా వున్నప్పుడు కేప్సికం 200, కాస్టికం 117, పల్సర్ 30, స్టెర్లింగ్‌మీరిలు దాదా తగ్గినంగా వాడలు పోగొట్టి రోగికి ప్రశాంతత కలుగుతాయి. ఈ మంటల వల్ల కలిగే అనుబంధాలు ఎక్కైటిటీ, బెరిడోనా, ఏపిస్ అర్టికాలు బాగా పనిచేస్తాయి ఇంకా వ్యాధి (రోగి బాధలు) తీవ్రంగా వుంటే, దగ్గరగావున్న చికిత్సా కేంద్రానికి చేర్చడం శ్రేయస్కరం.

చిన్న కాల్చులకు మన్నుపు కేటను, కొబ్బరినూనె లేదా నువ్వుల నూనెలో కలిపి కాలిన భాగాలకు పట్టించితే బాధ తగ్గుతుంది. కాలిన భాగాలు పుండ్లు ఏడకుండా వుండడానికి కొబ్బరెండులో ఎలిసినీరులో లేపనం చేసి పైకి వాడాలి. కొందరిలో శరీరం ఉన్ని మంట, దాహం, జ్వరం, సంధిశిథిలాలు కూడా కలుగుతాయి. ఇట్టి వారికి నెట్రంమూరియం, బెల్లకోనా, లిడం, సల్ఫరు, ఎకోనైట్, ఆర్నికాలు ఉపయోగపడతాయి రోగిన్యారి అన్ని దశలలో పైపరుగులు, కాల్కేరియా సల్ఫ్ కాలిసర్స్, ఎట్రంమూరు 12+ పొయిమ్ము దూరంలో తినుకొని అన్నింటిని సమపాళ్ళలో కలిపి వెదిపిటితో ప్రతి గంటకు

ఘనజోబోయిన్దు రైల్వే పోలీస్ కాల్పులు

గుంపును చెదరగొట్టడానికి

అగ్రి. జూన్ 3— పోలీసు కమిషనరేట్ పరిధిలో వున్న ఇద్దరు విద్యార్థులు పోలీసులను కాల్చడానికి ప్రయత్నించిన గుంపును చెదరగొట్టడానికి ఏప్రిల్ నెలలో రైల్వేస్టేషన్ వద్ద రైల్వే రక్షణదళంవారు గుమిగూడిన రాత్రి గారిలోం తుపాకులు ప్రేల్చినట్లు సమాచారం అందిన సమాచారాన్నిబట్టి అర్థమవుతున్నది.

గుర్తు తెలియని అసాంఘిక దొంగతనం చేయాలనే తలంపుతో బోగీలు నగ్నలీను వాడుచున్నారు వుండగా అ యిద్దరిని అరెస్టు చేసినట్టు తెలియచేస్తున్నారు.

రెండు సైకిళ్లు వారిదని తగ్గేవరకు ఇవ్వవచ్చు.

గృహాలలో స్త్రీలు వంట చేసేటప్పుడు దగ్గరలో ఇనుము, విటిని వుంచుకోవాలి. గృహవైద్యంగా ఉపయోగపడు మందులు. మూలాలు ఇస్తాను, పసుపు, కృష్ణతులసి యాకులు కలిపినూరి వుండలు చేసి యివ్వడంవల్ల రోగికి జ్వరమాదకర నీళ్ళ రాకుండా కాపాడవచ్చు. వేడి విటిని దాహంగా యివ్వాలి.

కాలిన సమయాలలో ఈ రోగం ప్రాణపాయకరమైన స్థితిలోకి వస్తుంది. అప్పుడు వైద్యుని దగ్గరకు పోకుండా తప్పదు. కాబట్టి పై విషయాలను తప్పక మేలు పొంది గొడుతున్నాము.

— పి. సోమశేఖర్

అలమూరు పంతెన పిలుగో బస్సులు

ప్రయాణీకుల హర్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, జూన్ 3— మొన్నటి నుంచి కాకినాడ, పిఠాపురం, తణుకు, అమలాపురం, రాజోలు, పశ్చిమగోదావరి నుంచి రాజమండ్రి, కాకినాడకు, నూతనంగా అభివృద్ధిగొలిపబడ్డ పంతెన పిలుగో బస్సులు ప్రయాణీకులకు అందుబాటులోకి వచ్చినట్లు ప్రయాణీకులు వారి ప్రయాణాలు సంతోషంగా చేసుకొనగలుగుతున్నారు.

అన్ని పరిశీలనలు పంతెన మీదుగా మొన్నటినుంచి ప్రయాణం చేస్తున్నాయి. కొవసీ ప్రాంత చిరకాలవాంఛ నెరవేరడంలో ఎంతగానో సహకరించిన అధికారులకు, అనధికార ప్రముఖులందరికీ ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలిపారు. వారిని అభినందిస్తున

శాశ్వత సంస్థగా కాంగ్రెసు కేంద్ర ఎలెక్షన్ కమిటీ మార్పు

నియమావళికి వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన సవరణకు ఎ. ఐ. సి. సి. ఏకగ్రీవంగా ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 2—

కాంగ్రెసు కేంద్ర ఎలెక్షన్ కమిటీని శాశ్వత సంస్థగా ఏర్పాటు చేయడానికి వీలుగా పార్టీ నియమావళికి వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన సవరణను ఆలిండియా కాంగ్రెసు కమిటీ నేటిరాత్రి ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ సవరణపై ఓటింగ్ జరగడానికి ముందు జరిగిన చర్చలో సభ్యులు నాయకత్వాన్ని నిశితంగా విమర్శించారు.

"పెత్తందారీ తనానికి" స్వస్తి చెప్పాలని, కేంద్ర ఎలెక్షన్ కమిటీకి ఎన్నికలు కాగల అర్హతలు సంఖ్యపై పరిమితి విధించాలని కొంతమంది సభ్యులు కోరారు.

ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొనడానికి వీలుగా పార్టీ కొత్త వ్యూహాన్ని రూపొందించాలని కొందరు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిపై రేపు చర్చ జరుగుతుంది.

కాంగ్రెసు నియమావళికి ప్రతిపాదించిన సవరణపై చర్చ 13వ నిమిషాలపాటు జరిగింది.

ఆ తీర్మానంలో ఇలా పేర్కొన్నారు:

ఆలిండియా కాంగ్రెసు కమిటీ తొలి సమావేశంలో ఎలెక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలి. అది కొత్త ఎలెక్షన్ కమిటీ ఎన్నిక జరిగేవరకు అధికారంలో వుండాలి. ఇది జనరల్ ఎన్నికలను, ఆ కాలంలో జరిగే మధ్యంతర ఎన్నికలను కూడా ఎలెక్షన్ కమిటీగా పని చేస్తుంది.

కేంద్ర ఎలెక్షన్ కమిటీలో పార్లమెంటరీ బోర్డు సభ్యులు ఎనిమిది మంది, ఎ.ఐ.సి.సి. నుంచి ఎన్నికైన సభ్యులు అయిదుగురు వుంటారు.

ఈ సవరణను ప్రతిపాదించిన శ్రీ ఎస్. కె. పాటిల్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ దేశంలో జరుగుతూ వున్న పరిణామాలను దృష్టిలో ఎలెక్షన్ కమిటీ కార్యకలాపాలపై సమీక్ష చేయవలసిన అవసరం కలిగిందని అన్నారు.

ఎన్నికలు బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లలో జరిగినప్పుడు ఎన్నికలకు అభ్యర్థులను ఎన్నుకోడానికి కేంద్ర ఎలెక్షన్ కమిటీని శాశ్వతంగా ఏర్పాటు చేయాలని వారు చెప్పారు.

ఈ సవరణను ఎనిమిదిమంది సభ్యులు బలపరిచారు. ఇందులో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ ఎస్. ఎస్. ముర్రా, శ్రీమతి అమ్మాయిలు ఉన్నారు. ఎ. ఐ. సి. సి. పెద్ద మెజారిటీతో ప్రతిపాదనను ఆమోదించింది.

ఎ. ఐ. సి. సి. ముందు వున్న తీర్మానం పార్టీ ఉపనియమాలకి సవరణ తీసుకు, ఎలెక్షన్ కమిటీకి సంబంధించిన నిబంధనను మాత్రమే సవరణ అని, అందులో వేరే కొత్త అంశం ముందు వోటు ఇవ్వవలసిన అవసరం లేదని పిల్కొన్నారు.

అడ్వకేట్ ముహమ్మదాలు క్రియుతుడు మిర్జా, మహమ్మద్ ఫారూఖ్, సి. టి. లజ్, క్రిమిత కాంతేశ్వర్ సన్నాలు ప్రతిపాదించిన సవరణలన్నింటిని శ్రీ పాటిల్ ప్రతిపాదించారు.

క్రమశిక్షణా నిబంధనలను మార్చుతూ చేసిన ప్రతిపాదనను మాత్రం పాటిల్ ఆమోదించారు.

ఎలెక్షన్ కమిటీకి ఎన్నికయ్యే సభ్యుల సంఖ్యను అయిదు నుంచి ఎనిమిదికి పెంచాలన్న సవరణ మాత్రం సంఖ్యను పరిమితి పరిచేలా సూచనను వార్ధా పునర్వ్యవస్థీకరణ సంఘం కార్యకర్తతో ఏకీభవించనందున అన్నారు.

ఈ మార్పులను పార్టీ సంస్థాగతంగా మార్చవలసి వున్నందున అయిన అన్నారు.

ఎ.ఐ.సి.సి. సమావేశం వాయిదా

పెద్దలకి ఎలెక్షన్ కమిటీ ఎన్నిక విషయంలో వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన నిబంధనను ఆమోదించిన తర్వాత ఎ. ఐ. సి. సి. సమావేశం నేటి రాత్రి 8.10 గంటలకు వాయిదా పడింది.

అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమస్య

కాంగ్రెసు వార్ధా మెంటరీ పార్టీ కార్యవర్గం చర్చించగలదట

న్యూఢిల్లీ, జూన్ — అస్సాం పునర్వ్యవస్థీకరణను గురించి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం కొద్దిరోజులలో చర్చించగలదని ప్రధానకార్యదర్శి శ్రీ కేశవరావు దేశ్‌ముఖ్ నేడు పత్రికల వారితో చెప్పారు.

ఈ సమస్యను కార్యవర్గం నేడు చర్చించవలసివున్నది కాని వ్యవధి లేనందువల్ల చర్చించలేదు. ఈ సమస్యపై త్వరలో చర్చించగలమని అయిన అన్నారు.

అస్సాం పునర్వ్యవస్థీకరణపై అక్కడి మెహతా సభకాన్ని మాత్రమే కార్యవర్గం ఆమోదించిందని, కేంద్ర ప్రభుత్వం కొత్త పథకంలో ప్రధాన అంశాలు మార్చుతూ వున్నందువల్ల ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనడానికి ముందు పార్టీ కార్యవర్గం అభిప్రాయాలను తూకి పరిగణించే తీసుకోవాలని శ్రీ నెహ్రూ ఆ లేఖలో పేర్కొన్నారు.

శ్రీ మురార్జితో అస్సాం కాంగ్రెస్ నాయకుల భేటీ

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణను గురించి

న్యూఢిల్లీ, జూన్ 2—అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణపై రాష్ట్ర కాంగ్రెసు అభిప్రాయాన్ని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. దాలిహా, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. భగవతి మరికొంతమంది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉప ప్రధాని శ్రీ మురార్జి దేశాయికి నేడు ఇక్కడ తలుపు కొని తెలియజేశారు.

సంభాషణలు సుమారు పదిహేను నిమిషాలపాటు జరిగాయి.

అస్సాం నాయకులు నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను ఈ విషయంపై కలుసుకొని మాట్లాడారు. ప్రధానిని, హోం శాఖ మంత్రిని కూడా కలుసుకుంటారు.

దేశంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ పార్టీ

జనసంఘమే అని అనంతపురం సభలో కార్యదర్శి శ్రీ భండారి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

అనంతపురం, జూన్ 3 — అఖిల భారత జనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ సుందరసింగ్ భండారి మొన్న జిల్లా జనసంఘం అధ్యర్థాన ఇక్కడ జరిగిన బహిరంగ సభలో, మాట్లాడుతూ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ పార్టీగా ఒక్క జనసంఘం మాత్రమే పోటీ చేయగలదని, రానున్న ఎన్నికలలో అన్ని సీట్లకు పోటీ పెట్టబడతామని అన్నారు.

మైనారిటీగా వున్న ముస్లిములు మెజారిటీగా వున్న హిందువులపట్ల విశ్వాసం వుంచవలెనని, అలాగే హిందువులు వారికి అగ్రజులవారు పట్ల విశ్వాసం వున్నట్లు దేశ సమస్యలను సామ్యంగా పరిష్కరించడానికి వీలవుతుందని అయిన అన్నారు.

కొన్ని వార్తా సంస్థలు పత్రికలలో ప్రజలను రెచ్చగొట్టే వర్గద్వేషాలను పుట్టిస్తున్నవని శ్రీ భండారి ఆరోపిస్తూ ఉద్రేకాలు రేకెత్తించి తాత్కాలికమైన లాభాలు పొందడం వల్ల జాతీయ సమస్యలు పరిష్కారం కావవని, అట్టి వర్గాలు సామరస్యంతో మెలగివలె నని అన్నారు.

సభకు శ్రీ పిరూపాక్షిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ డి. ఎస్. ఎ. రెడ్డి, కూడా మాట్లాడిన సభకు జిల్లా జనసంఘం కార్యదర్శి శ్రీ బుగ్గన్న వందనసమర్పణం చేశారు.

అంతకుముందు జరిగిన ప్రతినిధుల సమావేశంలో పేదలకు పంజాలను ఎంపవలె నని, ఉద్యోగస్థులకు సరిసరా చేయవలెనని మరొక్క తీర్మానాలను ఆమోదించారు.

కేంద్ర మంత్రులలో బోధనా భాష

కాంగ్రెసే పార్లమెంటరీ కార్యవర్గంలో ప్రస్తావన

న్యూఢిల్లీ, జూన్ 3— కేంద్రం పాలకులలో బోధనా భాష విషయంలో సభ్యులు పెట్టిన్న అందోళనను గురించి ఎందుకు పరిశీలించాలని కాంగ్రెసు పార్లమెంటు వారు కార్యవర్గం కేంద్ర విద్యాశాఖామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్‌ను కోరింది.

సమావేశంలో అయిన పాల్గొనండు ఈ విషయం వెంటనే పరిశీలించవలసిందని కోరడానికి నిర్ణయించారు

పారిస్‌కు హానోయ్ ఉప్పత్తాధికారిక

శాంతి చర్చలపట్ల ఉత్తర వియత్నాం వైఖరిలో మార్పు సంభవమని అభిజ్ఞుల భావన

ప్రెసిడెంట్ జాన్సన్‌నుంచి తానెట్టి కొత్త ఆదేశాలను తీసికొనిరాలేదని అమెరికా ప్రతినిధి శ్రీ వ్యాన్స్ ప్రకటన

పారిస్, జూన్ 3—

ఇక్కడ నాల్గవ వారంలో పడుతున్న ప్రాథమిక శాంతి చర్చలలో పాల్గొంటున్న హానోయ్ ప్రతినిధివర్గానికి తోడ్పడడానికి ఉత్తర వియత్నాం ఉన్నతాధికారి ఒకరు నేడు పారిస్‌కు రానుండడం హానోయ్ వైఖరిలో ప్రధానమైన మార్పుకు సూచన కాగలదని దౌత్యవర్గాలు పేర్కొనిస్తున్నాయి.

వియత్నాం కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘంలో విధాన నిర్ణయసంస్థగా పేరొందిన పొలిట్ బ్యూరో సభ్యుడు లేడూక్ థో తమ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ క్వాన్ ట్రీకి ప్రత్యేక సలహాదారుగా వ్యవహరించగలరని మాత్రమే హానోయ్ ప్రతినిధి వర్గం ప్రకటించింది.

డూక్ థో ప్రసిద్ధ విప్లవయోధుడు వయస్సు 67 సంవత్సరాలు. దక్షిణ వియత్నామ్ వ్యవహారాలకు సంబంధించి ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు నాయకత్వంలో ఎనిమిదవ స్థానాన్ని వహిస్తున్నారు. అంటే శ్రీ క్వాన్ ట్రీకంటే ఉన్నతస్థానంలో వున్న వ్యక్తి అన్నమాట. కొంతకాలంగా కీలకగల ఎరిణామాలపై వ్యూహ అగ్రనాయకులకు సలహాలు పొందడానికి హానోయ్ ప్రతినిధి వర్గానికి విలువ ఎక్కువ వుంది.

శాంతి చర్చలలో ప్రతిష్టంభన తొలగిపోయి, యుద్ధమమణ సాధనకు, రాజీ సంప్రదాయానికు సంబంధించిన ముఖ్యాంశాలపై రాయబారాలు జరిగినప్పుడు హానోయ్ ప్రతినిధివర్గం తన ఉన్నత సలహాదారుతో ఎప్పటికప్పుడు సంప్రతింపులుజరిపిన, మరింత సామరస్యపూర్వకమైన వైఖరిని అవలంబించడానికి అవకాశ మేర్పడగలదని దౌత్య వర్గాలు విశ్వసిస్తున్నాయి.

అయితే, శాంతి సంధానానికు సంబంధించిన ముఖ్యాంశాలపై చర్చలు జరపడానికి తన సంసిద్ధతను గురించి హానోయ్ ప్రతినిధివర్గం సూచన ప్రాయంగా కూడా ఇంతవరకు తెలియజేయకపోవడాన్ని తాము విస్మరించలేదని వారు హెచ్చరించారు.

బుధవారంనాడు తిరిగిజరగనున్న సమగ్ర సమావేశం కూడా ఎట్టిపురోగతిని కలిగించకపోవచ్చునని తాము భావిస్తున్నట్లు తెలిపారు.

తాము ప్రస్తుత వైఖరిని మార్చుకొనరాదని ఉత్తర వియత్నాం ఉన్నతాధికారి రాక వారి వైఖరిని మరింత దృఢం చేయడానికి మాత్రమే సహాయకారికాగలదని, వియత్నాంలో అమెరికా ప్రధానాలను దుయ్యబడ్డారు. మరింత

పారిస్ చర్చల సరళి గురించి అభిప్రాయాన్ని కోరగా, తాను నిరుత్సాహం చెందలేదని, ఇలో అభివృద్ధి సుసాధ్యమని తాము ఆశిస్తున్నామని శ్రీ వ్యాన్స్ బదులు చెప్పారు.

ఉత్తర వియత్నాం ఉన్నతాధికారి పారిస్‌రాక ప్రయోజనదాయకం కాగలదని భావిస్తున్నారా అని ప్రశ్నించగా ఆ విషయాన్ని వేచిచూడవలసి వున్నదని శ్రీ వ్యాన్స్ సమాధానమిచ్చారు.

హానోయ్ ప్రముఖులతో కోసిగిన్ చర్చలు

మాస్కో, జూన్ 3— సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఉన్న ఇక్కడ ఉత్తర వియత్నాం పొలిట్‌బ్యూరో సభ్యుడు లీ డూకతో చర్చలు జరిపారు. శ్రీ థో తాను ప్రతినిధివర్గం ప్రత్యేక సలహాదారుగా వ్యవహరించడానికి పారిస్ వెళుతూ ఇక్కడికి వచ్చారు.

మాస్కో చర్చలు సుహృద్భావ, సౌభ్రాత్ర వాతావరణంలో కొనసాగినట్లు బ్రాడ్‌కాస్ట్ వార్తా సంస్థ టాస్ అభివర్ణించింది.

చర్చల తర్వాత శ్రీ కోసిగిన్ ఉత్తర వియత్నాం ప్రముఖుల గౌరవార్థం విందు చేశారు. శ్రీ థో వారసి మెమోరా మొన్న రాత్రి పీకింగ్ నుంచి ఇక్కడికి వచ్చారు.

దక్షిణ వియత్నాంలో గెరిలాల అణచివేత చర్యలు

సైగాన్, జూన్ 3— దక్షిణ వియత్నాంలో గెరిల్లాల అణచివేత కార్యక్రమంలో తొలి దుష్టం మే 31 వ తేదీతో పూర్తి అయింది. ఈ చర్యలలో 11,894 మంది వియత్నాంగ్, ఉత్తర వియత్నామియులు మరణించినట్లు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

564 మంది అమెరికన్లు, 162 మంది దక్షిణ వియత్నామియులు, 28 మంది ఆస్ట్రేలియన్లు, థాయిలు విహతులైనట్లు అయిన చెప్పాడు.

రెండవదుష్టం కార్యక్రమం జూన్ ఒక ఉదయ తేదిన ప్రారంభమైనట్లు అయిన తెలిపారు.

ఏ. ఐ. సి. సి. సమావేశం

మున్నెన్నడు రానంతమంది ప్రతినిధుల రాక

న్యూఢిల్లీ, జూన్ 3— నిన్న ఇక్కడ ప్రారంభమైన ఏ. ఐ. సి. సి. ప్రారంభ సమావేశానికి ఎన్నడూ హాజరు కానంతమంది సభ్యులు హాజరయ్యారు.

కాంగ్రెసు కమిటీ సభ్యుల సంఖ్య మొత్తం 821

హైదరాబాద్‌లో జరిగిన మహాసభకంటే ఈ సభకు ఎక్కువమంది హాజరయ్యారు. పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి ఎన్నికలు జరగనుండడం ఇందుకు కారణమను కుంటున్నారు. నేడు మరి కొంతమంది హాజరుకావచ్చునని భావిస్తున్నారు.

సమావేశం జరుగుతున్న మేలంకర హాలులో అయిదువందలమంది మాత్రం కూర్చోడానికి స్థలముంది. గ్యాలరీలో రెండువందలమంది అభ్యర్థులకు కూర్చోడానికి వసతి వుంది.

ప్రతినిధులకోసం హాలులో అదనపు కుర్చీలను ఏర్పాటు చేయవలసి వచ్చింది.

సీటు దొరకనందువల్ల కార్యక్రమంలో జ్ఞాపకం

వందమందికి పైగా సభ్యులు కూర్చోడానికి సీట్లు లేనందున సమావేశం నలభై నిమిషాలకు పైగా ఆగిపోవలసి వచ్చింది.

అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప తన ప్రారంభ ప్రసంగం ముగించగానే, మధ్య ప్రదేశ్‌కు చెందిన సుసింగారావ్ దీక్షిత్ లైట్ విలక్షణ వున్న మరికొందరు, తమకు కూర్చోడానికి ముందు సీట్లు చూపించాలని కేకలు వేశారు.

సుమారు వందమంది లోపలికి రావడానికి వీలు లేక బయట నిలబడి వున్నవారు లోపలికి రానంతవరకు సమావేశం జరగకూడదని మరికొంతమంది అభ్యంతరం తెలియజేశారు.

మద్రాసు సమాచార మంత్రిణి శ్రీమతి సత్యవాణీజీయుత్తు మాట్లాడుతూ ఇరుకు జాగా సమస్యవల్ల ఏర్పడుతున్న ఇబ్బందులకు మద్రాసువారు జూన్ మూడవతేదీన బయలుదేరి వెళ్ళారు.

వ్యవసాయ ఉత్పత్తిలో ఏడాదికి అయిదు శాతం పెరుగుదల

చతుర్థ ప్రణాళికలో అవసరమైన చర్యలు గైకొనాలని ఎ. ఐ. సి. సి. సూచన

న్యూఢిల్లీ, జూన్ 3—

వ్యవసాయ ఉత్పత్తిలో అయిదు శాతం వార్షిక పెరుగుదల ఉండేందుకు అవసరమైన పరిస్థితులను కల్పించడానికి నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ప్రయత్నం చేయాలని అఖిల భారత కాంగ్రెసు కమిటీ అభిప్రాయపడింది.

ప్రస్తుత సమావేశంలో ప్రతినిధులకు పంచిపెట్టిన ప్రణాళికపై సమగ్రమైన వివేచనలో ఈ విషయాన్ని తెలియజేశారు. భూగర్భ జలాల వనరులను అభివృద్ధి చేయడానికి వాటిని ఉపయోగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూడా ఆ వివేచనలో కోరారు.

"సాంద్ర వ్యవసాయానికి కావలసిన ధనాన్ని, అభివృద్ధి కార్యక్రమాలకు తమ వనరులను పెట్టగలుగుతుంటే ఎక్కువగా సమీకరించుకోగలరు. కాని చిన్న రైతులను వారి పరిస్థితుల ద్వారానూ, ప్రభుత్వ సహాయం రెండు అందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసిన అవసరం వుందని" అందులో తెలియజేశారు.

"సాంద్ర వ్యవసాయానికి కావలసిన ధనాన్ని, అభివృద్ధి కార్యక్రమాలకు తమ వనరులను పెట్టగలుగుతుంటే ఎక్కువగా సమీకరించుకోగలరు. కాని చిన్న రైతులను వారి పరిస్థితుల ద్వారానూ, ప్రభుత్వ సహాయం రెండు అందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసిన అవసరం వుందని" అందులో తెలియజేశారు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల రెండింటి లోను ఉత్పత్తి లాభాలను గురించి వెంటనే పరిశీలించాలని కోరారు.

"ఇందుకు హామీగా యజమానులకు స్వయంపాలనాధికారం ఇవ్వవలసిన అవసరం ఉందని, రోజువారీ కార్యక్రమంలో ప్రభుత్వ సంస్థలలో ప్రయోజనం శూన్యం వుండిపోతుందని కూడా అభిప్రాయపడింది.

ప్రభుత్వ రంగంలోని సంస్థల పనియందు ప్రజల ప్రయోజనాలను ఎక్కువ చేయడం, కొనాడుతుండ్రిషతో పార్లమెంటు చట్టాలకి విధానాన్ని సమీక్షచేయాలని కూడా, రోజువారీ పనిచేయాలనే దానికి తంత్రాలు ఉండకూడదు" అని కూడా ఆ సలహాలో అభిప్రాయం వెలిబుచ్చారు.

పరిశోధనాత్మక ద్రవ్యం కొరత దృష్ట్యా మొదట నడుపుకుని పెద్ద ఎత్తున దిగుమతులను ఇచ్చుట ఎక్కువగా ఉపయోగించుకోవాలని, పరిమిత దిగుమతులను సరైన ప్రేడింగ్ ఉపయోగపరిచి మరి ఉపయోగించుకోవాలని కూడా ఆ వివేచనలో తెలియజేశారు.

కొద్దిమంది చేతిలో అధిక కేంద్రీకరణ గురించి ప్రస్తావించి, అవసరాలు మారి పరిస్థితి చూడగానే కేంద్రీకరణ, పరిశ్రమకు లైసెన్సుల విధానాన్ని, పరిమిత విధానాలను సమీక్షచేయవలసిన అవసరం ఉందనుకూడా అభిప్రాయపడింది.

పారిశ్రామిక సంస్థల యజమాన్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చును. పూర్తిగాకాని లేక పాక్షికంగాకాని వాటి ఆస్తిలో భాగస్వామ్యం తీసుకోవాలనూ అభిప్రాయపడింది.

ప్రైవేటు సంస్థలలో వాటాలు కలిగిన పబ్లిక్ ఫైనాన్షియల్ సంస్థలు పూర్తి అధికారాలను కలిగివుండాలని కూడా అభిప్రాయపడింది.

దేశంలోని అయిదు మండలాలు- అతి మండలంలోను ఉద్యోగ్ కి సంబంధించిన సమగ్ర విధానాల ప్రధానంగా ఉద్యోగ్ కి ఎత్తిన ఇండాలని కూడా ఆ వివేచనలో తెలియజేశారు.

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కూడా ఆ వివేచనలో తెలియజేశారు.

లక్ష్య సాధ కై పార్టీ పునర్నిర్మాణం

కాంగ్రెసు సోషలిస్టు ఘోరం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 3—పార్టీకి లక్ష్యాలు సాధించేందుకు తగిన విధంగా పార్టీని పునర్నిర్మాణం చేయాలని కాంగ్రెసు పార్టీ ఫిలిప్ ఘోరం అఖిలభారత కాంగ్రెసు కమిటీకి సమర్పించిన విజ్ఞప్తి ప్రకారం కోరారు.

శిథిల పాలిసీ, క్రమశిక్షణ తగ్గినప్పుడు కార్యకర్తలు అదుపుతప్పుతూ అ ప్రాంతంలో తెలియచేశారు. "యువకులు కార్యకర్తలు" ఎంతో ప్రస్తుతం రకరకాల చర్చలను పట్టి "పూర్తిగా పనియే" మన దృష్టిలో ఉండాలని, అలాకాకుండా పార్టీ క్షీణించడానికి, అవి పనికి. ఇలాంటివారి దారి తీసిందనికూడా ఆ ప్రాంతంలో తెలియజేశారు.

ఆ ప్రాంతంలోని కాంగ్రెసు కార్యకర్తల దాడులు అయిదు చేయమని ప్రతి జిల్లా కాంగ్రెసు కమిటీకి కోరాలని కూడా అందులో సూచించారు.

వామకార్యకర్తల అభిప్రాయాలను కూడా అందులో సూచించారు.

పార్టీకి పనిచేసిన పదవులకు, చురుకైన కార్యకర్తలుగా నిమగ్నమైనవారికి ప్రాంతంలో కార్యకర్తల అభిప్రాయం తీసుకోన్న తరువాతనే, వారు దేశిస్తూ ఇవ్వాలి, కొనసాగుతూ వున్న వ్యక్తి. వారు కార్యక్రమాలకు పూర్తి సలహాలు ఇచ్చేయో మూడు వుండ కార్యకర్తల అమోదంతో తరిగి పెట్టు చదువుచున్నటకూడా ఆ విజ్ఞప్తి ఎత్తిలో పేర్కొనారు.

న్యూఢిల్లీ, జూన్ 3— గత అయిదు మాసాలలోను వ్యక్తంచేసిన కాంగ్రెసు నాయకులకు అభిప్రాయం కాంగ్రెసు కమిటీ ఒక నిమిషం మౌనం పాటించి తమ శ్రద్ధాంజలి ఘటించింది.

గత అయిదు మాసాలలోను చనిపోయిన వారిలో శ్రీ నేనమజీ, శ్రీ రాఘవేంద్ర మిశ్రా, శ్రీ మారి మరియు పులు వున్నారు

జీవితభీమా సంస్థ నిధుల వినియోగం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో ఉప ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జూన్ 2—

జీవిత భీమాసంస్థల నిధులలో ఎక్కువ భాగం పెద్ద వ్యాపారులకు ఉపయోగపడుతున్నవన్న ఆరోపణలను ఉప ప్రధాని శ్రీ మురార్జి దేశాయ్ ఖండించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ఎల్. ఐ. సి. నిధుల ఉపయోగంపై వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతూ, ఆ నిధులలో మాటికి 81 వంతులు ప్రభుత్వరంగంలో వివిధ పరిశ్రమలలో పెట్టబడిగా పెట్టడం జరిగిందని అన్నారు.

మిగిలిన 19 వంతులలో ఎక్కువ భాగం రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యుచ్ఛక్తి సంస్థలకు భూమి తనఖా బ్యాంకులకు పెట్టుబడి పెట్టినట్లు అయిన వివరించారు.

ఈ విషయాన్ని చర్చకు తీసుకొనివచ్చిన శ్రీమతి తారా కేశ్వరి సిన్హా మాట్లాడుతూ జీవిత భీమాసంస్థ నిధులలో అత్యధిక భాగం కొద్ది మంది వ్యాపారులకు ఎడుతున్నదని చెప్పారు.

అందువల్ల ప్రభుత్వ విద్రోహ మాత్రాలను అమలు జరపడానికి ప్రభుత్వసంస్థలలో పెట్టుబడులు పెట్టేటప్పుడు ప్రభుత్వానికి లేకపోయినదని అయిన చెప్పారు.

పేరు మార్కెట్టు లావాదేవీలు చిక్కులతో కూడినవని శ్రీ దేశాయ్ చెప్పారు. పేరు మార్కెట్టులో ఒడుదుడుకులు రావడం సహజమని అయిన అన్నారు.

బీహార్ కాంగ్రెసు వ్యవహారాలు

అధిష్ఠానవర్గంతో పి.సి.సి. నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 3—బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు పెక్కు అధిష్ఠానవర్గాన్ని కలుసుకొని రాష్ట్రంలో వి రాజకీయ పరిస్థితిని గురించి, వచ్చేలో ఇటీవ ఎరిణామాలను గురించి చర్చలు జరిపారు.

వారు ప్రధానంగా ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఎన్నికలనుగురించి చర్చించి వుండవచ్చునని అనుకొంటున్నారు.

శ్రీ కె. వి. సహాయ్, శ్రీ పి. నారాయణ సిన్హాలు పి. సి. సి. అధ్యక్షి పదవికి ఎన్నిక కావడానికి గల అవకాశాలను గురించి చెప్పుకొనగా శ్రీ కమలనాథ్ తివారీని బలపరిచినట్లు కొంత మందికాంగ్రెసు వారులు చెప్పారు.

రాంచి సమీపంలో పోలీసు కాల్పులు : ఆరుగురి మృతి

రాంచి, జూన్ 2—ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోవున్న చిరి అనే గ్రామంలో కొన్ని వేల మంది సాయుధ గిరిజనులపై పోలీసులు కాల్పులు జరపగా ఆరుగురు మరణించారు.

ఈ గిరిజనులు నేటి సాయంత్రం ఫూల నాహూ అనే వడ్డీ వ్యాపారి ఇంటిపై దాడి చేసినట్లు ఇక్కడి పోలీసువర్గాల వారికి వర్తమానం చేరింది.

అగ్నియాసియాలో పెరుగుతున్న పరిస్థితులు

ఇండియా విరక్తం చెయ్యజాలదని ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, జూన్ 2— ఆగ్నేయాసియాలో ఎర్పడిన పరిస్థితి త్వరితగతిని మారుతున్నదనీ, దాన్ని ఇండియా నిష్క్రియం చేయజాలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పారు.

తన విదేశీ పర్యటనపై అభిప్రాయాలను వివరిస్తూ ఆ దేశం నాయకుల అభిప్రాయాలను, ఆలోచనా ధోరణిని వ్యక్తిగతంగా తెలుసుకొనవలసిన అవసరం కూడా కలదని అని అన్నారు.

అంతేగాకుండా ఆ దేశాలలో ముఖ్యంగా ఆస్ట్రేలియాలో ఇండియాలో జరుగుతున్న పరిణామాలను గురించి జరుగుతున్న ప్రచారానికి స్పష్టీకరణలను అవసరమైతే కూడా అందజేశామని అందుకే తాను ఆ దేశాలలో పర్యటించినట్లు ప్రధాని వివరించారు.

గత సంవత్సరం జూలై ఎర్పడినప్పుడు ఇండియాలో సిద్ధమవుతున్న మారకాలు సంభవించినట్లు ఆస్ట్రేలియాలో భావించారని, ఈ అభిప్రాయాన్ని తొలగించవలసిన అవసరం కలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

సింగపూర్, మలేసియాలలో స్నేహ సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకోవలసిన అవసరం కలదని తాను అభిప్రాయ పడినట్లు ఆమె చెప్పారు. అర్థిక సంబంధాలను సరళం పెంపొందించుకోవాలన్న ఆకాంక్ష ఆ దేశాలలో కాస పచ్చినదని ఆమె అన్నారు.

ఇండియాతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలన్న ఆకాంక్ష ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ప్రభుత్వ నాయకులతోనూ, ప్రతిపక్ష నాయకులలోను కూడా కావచ్చినదని ప్రధాని చెప్పారు.

అంతకు ముందు విదేశ పర్యటనను జయప్రదంగా ముగించుకొని వచ్చినందుకు ప్రధాని ఇందిరాగాంధికార్య వర్గంసభ్యులు అభినందించారు.

ఫ్రాన్సు నగరాలలో సంఘర్షణలు

పారిస్, జూన్ 2—పెక్కు ప్రాంత నగరాలలో నేడు గాలిస్టు అనుయాయులకు, ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులకు మధ్య సంఘర్షణలు జరిగాయి.

న్యాగ్రబ్జలో నేటి సాయంత్రం జరిగిన సంఘర్షణలలో 18 మంది గాయపడినారు.

పారిస్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇరవై అయిదు వేలమంది పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

పెంజ కంపెనీల జిల్లా మండలి

తమ పదవీకాలం పొడిగించాలని తీర్మానం

సిల్లాంగ్, జూన్ 2— జిల్లా పరిషత్ ఎన్నికలు జరపే అవకాశం లేనందున, తమ పదవీ కాలాన్ని పొడిగించవలసిందిగా కోరుతూ మిజోకొండల ప్రాంతం స్వయంపాలిత జిల్లా మండలి తీర్మానించింది.

ప్రస్తుత జిల్లా మండలి పదవీకాలం జూన్ 23 వ తేదీతో అంతమౌతుంది. ఈ మండలి మిజో జాతీయ యూనియన్ స్వాధీనంలో వుంది.

జాసీ, మికిరకొండల జిల్లాల మండలుల ఎన్నికలు ఇంతకుముందే పూర్తిలై యాయి

అరుగురు ఉన్నత పై అధికారులు మృతి

నగరి మధ్యలో గాయాలు

పైగాన్, జూన్ — పైగాన్ నగరంలోని పాలాన ప్రాంతంలో ఒక బాలిమ కిందట్లో గిరిజనుల రాకతో దాడి చేయగా అయిదుగు ఉన్నత పైనికాధికారులు మరణించారు. పైగాన్ ఎయిర్ పోర్టు సమీపంలో జరుగుతున్న పని పరిశీలిస్తున్న ఈ అధికారులపై గిరిజనుల దాడి చేశారు.

పెంజ కంపెనీల జిల్లా మండలి

తమ పదవీకాలం పొడిగించాలని తీర్మానం

సిల్లాంగ్, జూన్ 2— జిల్లా పరిషత్ ఎన్నికలు జరపే అవకాశం లేనందున, తమ పదవీ కాలాన్ని పొడిగించవలసిందిగా కోరుతూ మిజోకొండల ప్రాంతం స్వయంపాలిత జిల్లా మండలి తీర్మానించింది.

ప్రస్తుత జిల్లా మండలి పదవీకాలం జూన్ 23 వ తేదీతో అంతమౌతుంది. ఈ మండలి మిజో జాతీయ యూనియన్ స్వాధీనంలో వుంది.

జాసీ, మికిరకొండల జిల్లాల మండలుల ఎన్నికలు ఇంతకుముందే పూర్తిలై యాయి

రాంచి సమీపంలో పోలీసు కాల్పులు : ఆరుగురి మృతి

రాంచి, జూన్ 2—ఇక్కడకు 40 మైళ్ళ దూరంలోవున్న చిరి అనే గ్రామంలో కొన్ని వేల మంది సాయుధ గిరిజనులపై పోలీసులు కాల్పులు జరపగా ఆరుగురు మరణించారు.

ఈ గిరిజనులు నేటి సాయంత్రం ఫూల నాహూ అనే వడ్డీ వ్యాపారి ఇంటిపై

జోర్డాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయి

టెల్ అవీవ్ వర్గాల ఆందోళన

టెల్ అవీవ్, జూన్ 3—

జోర్డాన్‌కు అమెరికా జెట్ ఫైటర్లను, ట్యాంకులను సప్లయి చేసినట్టు వాషింగ్టన్ నుంచి అందిన వార్తలు నిన్న ఇక్కడ తీవ్ర ఆందోళన కలిగించాయి.

జోర్డాన్‌కు సప్లయి చేయబడిన 118 ఎఫ్-104 విమానాలు, 100 పాటన్ ట్యాంకులలో కొన్నింటిలో తొలి వొక అమెరికా నుంచి బయలుదేరినదని విదేశాంగ శాఖ కాడులు ధ్రువ పరచినట్టు వాషింగ్టన్ రేడియో ప్రకటన ద్వారా తెలియ వచ్చింది.

ఇజ్రాయెలు అధికారులు ఇంతవరకు ఈ వార్తపై ఎటువంటి వ్యాఖ్యానం చేయలేదు.

అయితే, అమెరికా సహాయంతో జోర్డాన్ సైనిక శక్తి అభివృద్ధి అవుతుంటే ఇజ్రాయెల్ రక్షణ దళాలు పెర్కొన్నారు.

ఒక ఏడాది క్రితం అరుదు జరిపాలు జరిగిన యుద్ధంలో జోర్డాన్ వైమానికదళం దాదాపు పూర్తిగా నశించినదనీ, దాని పైన్యానికి విశేషమైన నష్టం వాటిల్లినదనీ వాళ్ళు అన్నారు.

జోర్డానకు ట్యాంకుల దళం లభించడం వల్ల ఇజ్రాయెలుకు పెద్ద సమస్య ఉత్పన్నమైనదని ఈ వర్గాలు తెలియజేశాయి.

41 మంది ఇజ్రాయెలీ పైనికుల మరణం

వీరూరు జూన్ 3—పాలస్తీనా విమోచన సంస్థ గెరిల్లా బలాలు మే 7 నుంచి 22 వ తేదీల్లో 41 మంది ఇజ్రాయెలీ పైనికులను వీహతులను కావించినట్లు నిన్న విడుదలైన అధికార ప్రకటన తెల్పుతున్నది.

ఎమెన్‌లో కొత్త ప్రభుత్వం

ఎమెనీ రాయబ్బిలు రిపబ్లికన్ కొత్త రాజ్యమండలిని మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినట్లు వెల్లడించింది.

పొదీ అరేబియాలోని రాయలిస్టు ఎమెనీ ప్రతినిధివర్గానికి చెందిన ప్రదార్థ భోధ్యోగి ద్వారా ఈ సమాచారం అందింది.

మూడు ప్రధాన్య వ్యవస్థలో ఇమామ్ (రాజు)కు ఎట్టి స్థానంకలదో తెలియరాలేదు.

1962 సెప్టెంబర్‌లో విప్లవం జరిగి, తనను పదవీచ్యుతుని చేసినప్పటి నుంచి ఎమెనీలోని రిపబ్లికన్ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తున్న రాయబ్బిలకు ఇమామ్ అల్ బదర్ నాయకత్వం వహిస్తున్నారు.

శ్రీలహోరీరామ్ బాలి అరెస్టు

జలంధర్, జూన్ 3 —భారత రిపబ్లికన్ పార్టీ (అంబేద్కర్ వర్గం) ప్రధాన కార్యదర్శి శ్రీ లహోరీరామ్ బాలిని, క్రిమినల్ అరోపణలపై నిన్న ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ బాలి తమ పార్టీలోని కొనసాగిస్తున్న ఉద్రేగింపులో పుండగా అరెస్టు చేశారు.

రూ. 10 లకే రేడియో

బేటరీ పెట్టితో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలూ గ్యారంటీ గల జపాన్ తయారీ. ప్రపంచంలో స్థానికంగా అన్ని ప్రదేశాలనుంచి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పార్సిల్, పోస్టేజీ రూ. 2.00 అదనం. కొలతేమీ అవసరం. వి. పి. పి. కి రాయండి. నష్టపోకో సొమ్ము వాపసు చేయబడును.

American Trading Agency
Durgiana (R-3) Amritsar

తిరుమల తిరుపతి దేవస్థానములు

ఎస్. వి. శిల్పవిద శిక్షణా కేంద్రం — తిరుపతి

నాలుగు సంవత్సరముల కోర్సు శిల్ప విద్య శిక్షణా కేంద్రం, తిరుపతిలోనికి ప్రవేశమునకు జూన్ 20 నాటికిగాని లేక అంతకు ముందుగాగాని ఎస్. వి. స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి మూసివేయబడుచున్నవి దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తు ఫారములు ప్రాస్పెక్టస్ తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు సమేత ఎంపుతూ మూసివేయబడెను. ఎస్. వి. స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతిలోని కోరిన మీదట పొందవచ్చును.

తిరుపతి (సం) పి. కనకభూషణం
25-5-68 ఫర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఢిల్లీలో మహారాణా ప్రతాప్ 428 వ జయంత్యుత్సవాలకు కేంద్రమంత్రి డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ ప్రారంభోత్సవం చేశారు

వియత్నాం శాంతి సంప్రతింపులు

అమెరికా వైఖరిపై శ్రీ కృష్ణమీనన్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 3— పారిస్ శాంతి సంప్రతింపులలో అమెరికా ప్రధాన సమస్యలను పెత్రోవకు మళ్లించి ఎత్తుగడలను అవలంబిస్తున్నట్లు శ్రీ వి. కె. కృష్ణమీనన్ మొన్న ఆరోపించారు.

విమానదాడుల విరమణ పారిస్ ప్రాథమిక శాంతి సంప్రతింపులు ఎజెండాలో కావడానికి దోహదం చేయగలవని ఆయన నిన్న ఇక్కడి దోక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నాడు.

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షురాలుగా ఇండియా తన విధులను సక్రమంగా నెరవేర్చడంలేదు కూడా ఆయన సమర్థించారు.

పశ్చిమ మండలంలో కాల్పుల్ని పరిశీలించ వాస్తవ కంట్రోల్ కమిషనకు వున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కుటుంబాల ప్రదర్శన

పాట్నాలో

